





**వనం నాగయ్య, కెరటం న్యూస్**

తాను నడిచి వచ్చిన నేలపై మానవతా సుమాలు పరిచి పదిమంది జీవితాల్లో వెలుగులు నింపాలన్న మంచి మనసు ఎందరికి సాధ్యమౌతుంది..? శారీరక, మానసిక వైకల్యం వికటాట్టహాసం చేస్తూ..సమాజంలో బతకలేక కునారిల్లిపోతున్న చిన్నారులకు చేయూతను అందించాలని ఎందరి కండ్లల్లో మెదులుతాయి..? అలాంటి ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను అక్కున చేర్చుకుని ఆదరించాలన్న పవిత్రమైన ఆశయం ఎవరి మనసులను ముడిపెడుతుంది..? అందునా నిలువెల్లా మనిషుల్లో స్వార్ధం నిండిపోతున్న నేటి రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఊహించడం కొంత కష్టమే. కానీ ఒక దీపం లక్ష దీపాలను వెలిగించినట్టుగా..ఒక కిరణం కోటి వెలుగులుగా, ఒక్క నీటి బిందువు మహా సముద్రంలా మారినట్టుగా 'ఎల్ఆర్ఈఎస్ఎస్' పేరుతో ఆయన వేసిన ఒక సేవా భావపు అడుగు వేలాది మంది కదిలేలా చేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే అతడే ఒక సైన్యంలా ఇప్పుడొక బృహత్తర మానవతా పరిమళాలు అద్దే సేవకు సాక్షాత్తూ శ్రీరాముడు నడయాడిన నేల భద్రాచలం రాములోరి సన్నిధి నుండి శ్రీకారం చుట్టారు. ఆయనే **టీజీఈజేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి**. ఆశాయన్ని ఆచరణతో ముడివేసిన లచ్చిరెడ్డి ఉద్యోగ సంఘాలకు ప్రధాన ప్రతినిధే కాదు..సేవకు సారధి..మానవత్వానికి వారధిగా ఎవరూ ఊహించని విలువలకు వెలుగులు అద్దుతున్నారు... ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

### రాములోరి సన్నిధిలో సేవాకార్యక్రమాలకు శ్రీకారం..

శనివారం ఎల్ఆర్ఈఎస్ఎస్తో పలు సామాజిక సేవా కార్యక్రమాలను భద్రాచలంలో టీజీఈజేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భద్రాచలంలోని భవిత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు పుస్తకాలు, పలకలు, పెన్నులు, ఫిజియో తెరఫీకి సంబందించిన సైకిల్ ని అందించారు. ఆ తరువాత అదే పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం 'బీఆర్ఈఏడీఎస్' పాఠశాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రిం టర్, వాట ర్ ట్యాం క్, మిక్సీ, ఇన్వెర్టర్ మరియు బ్యాటరీ తదితర ముఖ్యమైన వస్తువులు అందించారు. ఈ కార్యక్రమాలకు టీజీటీఏ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, భద్రాచలం తహసిల్దారు కోట రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో టీజీటీఏ స్టేట్ ప్రెసిడెంట్ ఎస్ రాములు, టీజీటీఏ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ పూల్ సింగ్ చౌహాన్, ప్రెసిడెంట్ మహిళా విభాగం సిటీ యూనిట్ హేమమాలిని, టీజీఆర్ఎస్ఏ స్టేట్ ప్రెసిడెంట్ బాణాల. రామిరెడ్డి, టీజీఆర్ఎస్ఏ స్టేట్ జనరల్ సెక్రటరీ వి.బిక్షం, సీసీఎల్ఏ యూనిట్కి సంబందించి రాంబాబు, చైతన్య, వెంకటేశ్వర్లు, జీపీఓల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు, జీపీఓల సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డా.అర్జున్, అలాగే ఖమ్మం, భద్రాద్రి మహబూ బాబాద్ జిల్లాలకు సంబందించి టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ, జీపీఓ అసోసియేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు మామిడి అశోక్, గన్య, ఎంఏ రాజు, అభిరామ్, పూర్ణ, బుల్లిబాబు, రాంచంద్రం పాలడుగు మురళి, చల్ల శ్రీను, చీమల నాగేంద్ర బాబు, బాలమురళి, కోటి, బద్రు, రాజులు, రాజేష్, శ్రీరామ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు. కాగా భద్రాచలం సీతారాముల ఆలయంలో లచ్చిరెడ్డికి ఈఓ సాదరంగా స్వాగతం పలికారు.





